# సంసారం - సాగరం

రచన :
శ్రీమతి వసంత రామానుజం.

(గత సంచిక తరువాయి)

"ఏం చెయ్యమంటారు చెప్పండి. మీరు ఆఫీసునుండి రాగానే కాఫీ లేకపోతే మీ మనసు ఎంతగా బాధపడుతుందో నాకు తెలుసు. మీరు బాగుంటేనే కదా, నేను నా పిల్లలు బాగుగా వుంటాము. అందుకని ప్రక్కఇంటి నుండి నాలుగు చెంచాలు కాఫీపొడి తీసుకవచ్చి మీకు కాఫీ వేయించి తెచ్చాను" అన్నది శారద.

ఏం చెప్పాలో తెలియక సంతోషంతో కాఫీ త్రాగారు. భర్తను అర్థం చేసుకొనేది భార్య ఒక్కతే, జీవితంలో తోడుగా వుండి, చివరిదశలో చేయూతనిచ్చి ఆదుకుంటుంది. పిల్లలు మధ్యమధ్య వచ్చిపోయే బాటసారుల్లాగా వుంటారు. వారికి పెండ్లి అయిన వెంటనే ఎవరికివారు, తన భర్తలతోను, భార్యలతోను, తల్లి తండ్రులను వదలి, వుద్యోగరీత్యా, పరిస్థితుల ప్రభావం వలన, వెళ్ళిపోతారు. కాని భార్య అనే బంధం జీవితాంతము శాశ్వతముగా విడిపోని బంధంగా వుంటుంది.

అమ్మాయి లక్ష్మితో బజారుకు బయలుదేరారు. శారద "త్వరగా వచ్చేయండి" అని సాగనంపింది.

బజారు నుండి యింటికి కావలసిన సామాన్లు తీసుక వచ్చేసరికి రాత్రి 8 గం॥లు అయింది.

వచ్చిరావడంతో మరో క్రొత్త కేసు తగిలింది. మా అబ్బాయి ఆరవవాడు రాము, ప్రక్కయింటి పిల్లవానితో దెబ్బలాడి మా వాణ్ణి రాయితో కొట్టడం వలన తలమీద రక్తం కారుతూవున్న రామూని చూచి శారద ఏడుస్తూ "ఏమండి! మన అబ్బాయిని హాస్పిటల్‌కు త్వరగా తీసుక వెళ్ళండి" అని బ్రతిమాలింది.

వెంటనే వాణ్ణి ఎత్తుకొని, దెబ్బతగినచోట చేత్తో గట్టిగా అదుముకొని రిక్షాఎక్కి ప్రయివేటు హాస్పిటలుకు తీసుకలెళ్లారు. అక్కడ వానికి దెబ్బతగిలినచోట కుట్లు వేసి కట్టుగట్టి, ఇన్‌జక్షన్, మాత్రలు అవి యిచ్చి పంపించారు. దీనివలన హాస్పిటల్ ఫీజు 50 రూ॥లు చెల్లించి వాణ్ణి యింటికి తీసుకవచ్చారు.

తలమీద పెద్దకట్టుతో వున్న రాముని చూచి శారద ఆత్రంతో ఏడుస్తూ "ఏమండి! డాక్టరు ఏమన్నారు" అని అడిగింది.

"వారు వాణ్ణి మంచం మీద పడుకోబెట్టి" మరేం ఫరవాలేదన్నారు. రాత్రికి కాస్త జ్వరం వస్తుంది. యీ ఆరు మాత్రలు రెండు గంటలకొక పర్యాయము యివ్వమన్నారు అన్నారు.

శారద వాని తల శరీరం అంతా చేతితో తడుముతూ ఏడుస్తూ వాని ప్రక్కనే కూర్చున్నది. నవమాసాలు మోసి, కష్టాలకు ఓర్చి కనిపెంచిన బిడ్డపైన ఎంతటి ప్రేమ, అందుకోసమే పురాణాలు తల్లిని దైవంలాగా ఆరాధిస్తూ పూజిస్తుంది, అటు తర్వాత తండ్రి గురువు దైవం అని విభజించింది.

శారద కన్నీళ్ళు తుడుచుకుంటూ "అమ్మా లక్ష్మి! నాన్నగారికి అన్నం పెట్టమ్మా" అన్నది "నాకు అన్నం తినాలని లేదు మరల తింటాను" అన్నారు. వుదయం ఎప్పుడో తిన్నారు వెళ్ళి తినండి అన్నది ఆప్యాయంగా.

లక్ష్మి వెంబడి వెళ్ళి నాలుగు మెతుకులుతిని, క్రింద చాప వేసి పడుకున్నారు సంతానం అంతా వరుసక్రమంగా ఒకరిప్రక్కన ఒకరు. 9 మంది పడుకొని హాయిగా నిద్ర పోతున్నారు. కడపటి అమ్మాయికి $1\frac{1}{2}$ సం॥ము అది కూడ ఆవరుసలోనే వారితోబాటు హాయిగా పడుకొని నిద్రపోతూవుంది.

అన్నం పెట్టిన తర్వాత మా పెద్దమ్మాయి లక్ష్మివంట పాత్రలు తోమివుంచి తాను వారిప్రక్కనే పడుకొని నిద్రపోయింది.

శారద రాముప్రక్కనే కూర్చొని అలాగే నిద్ర పోయింది. సంసారాన్ని చూచి వారికీ బాధ అనిపించింది ఇలాగే ఆలోచిస్తూ ఎప్పుడు కండ్లు మూశాడో తెలియందు అర్థరాత్రి గుండెల మీద ఎవరో తలపెట్టి పడుకొని వుంటే కండ్లు తెరచి చూచాడు, శారద మీద పడుకొని వుంది.

వారు ప్రక్కన పడుకోబెట్టారు. నిద్రలో శారద ఏడుస్తూ "ఏమండి! నన్ను వదలివెళ్ళకండి నేను బ్రతకలేను" అని పలవరించసాగింది.

"శారద! శారద!" అని బుజంపట్టి పలకరిస్తే శారద కండ్లు తెరచి "హు......హు......" చూచి

# అతి తెలివి

రచన: శ్రీ రేగులపాటి కిషన్ రావు.

అప్పుడే నిద్రనుండి లేచిన రామారావు కుర్చీలో కూర్చుండి. సిగరెట్టు పెదవుల మధ్య బంధించి, అగ్గిపుల్ల వెలిగించి సిగరెట్టు అంటించి తాఫీగా పొగ వదిలాడు.

శారద రామారావు దగ్గరకు వచ్చిఅంది ఏమండోయ్ త్వరగా ముఖం కడుక్కొని రండి. కాఫీకావస్తోంది... ఆఁ! మీకీ విషయం తెలుసా? మన ఊళ్ళోకి ఒక సన్యాసి వచ్చాడట, ఆయనికేవో మహాత్మ్య లున్నాయట. శూన్యం నుండి వాచీలు, ఉంగరాలు సృష్టిస్తాడట..."

రామారావుకు మహాత్మ్యాలన్నా, గారడీ విద్యలన్నా జానపద చిత్రాలన్నా చాలా ఇష్టం. ఆయన మనస్సులో సన్యాసిని చూడాలన్న కుతూహలం పెరిగింది. అతడు కాలిపోతున్న సిగరెట్టును నేలపై పడేసి కాలితోరాసి కుర్చీలో నుండి దిగ్గునలేచి "నిజంగానా!" అన్నాడు ఆశ్చర్యపోతూ.

"నిజమేనండీ, అబద్ధాలాడడం నాకెప్పుడైనా అల వాటుందా చెప్పండీ"

"అబ్బే నువ్వు సత్యహరిశ్చంద్రుని భార్యవు"

"కాదు మీ భార్యను"

"నేను చంద్రమతీదేవి భర్తను కాదంటావా?"

"కాదు. మీరు శారదాదేవి భర్తగారు.

"అదిసరేగాని శారదా! ఆ సన్యాసి ఎప్పుడొచ్చాడట"

"తెల్లవారుజామున నాలుగు గంటలకట"

"ఆయన బస ఎక్కడో తెలుసుకున్నావా?"

"మీకు చాలా ఇష్టమైన ఈ విషయాన్ని తెలుసుకోకుండా ఊరుకుంటానా?"

"ఎక్కడేమిటి?"

"రామాలయం వద్దనట."

"ఆయన తన మహాత్మ్యాలు అవీ ఎప్పుడు చూపెడుతాడో తెలుసుకున్నావా?"

"ఏడు గంటలకు. మీరు త్వరగా ముఖం కడుక్కోండి" శారద వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"రామారావు బావి వద్దకు వెళ్ళి ముఖం కడుక్కుంటుండగా సారద బావివైపు పరుగెత్తివస్తూ "పాము పాము" అంటూ కేకలు వేసింది.

రామారావు ముఖంకడుక్కోడవం ఆపి శారద వైపు చూస్తూ "ఏమిటి శారదా!" అన్నాడు.

"పాము నాగుపాము, అబ్బ ఎంత పెద్ద పామనుకున్నారు. సామాన్లగదిల్లో బియ్యం డబ్బా దగ్గఱ పడుకొని వుంది, నేను బియ్యం కొఱకు వెళ్ళాను. కొంచెం తప్పిపోయిందిగానీ లేకపోతే నన్ను కాటువేసేదే అసలు అది ఎలుకను తిన్నట్టుంది కదలక మెదలక పడుకొని వుంది".

రామారావు కట్టెపట్టుకొని సామాన్లగదిలోకి శారద వెంట వెళ్ళాడు. అతడు పాము కొరకు అటుఇటు చూశాడు.

"బియ్యాం డబ్బా దగ్గర చూడండీ. అది కదలక మెదలక పడుకొని వుంది కాస్త జాగ్రత్త"

రామారావు బియ్యం బడ్బావైపు చూశాడు. ఆడబ్బా దగ్గర కొంచెం చీకటిగా వుంది. ఆ చీకట్లో వున్న ఆకారం కాలసర్పము వలె నల్లగా వుంది. అతడు అడుగుల సవ్వడి కాకుండా బియ్యం డబ్బావైపు వెళ్ళాడు. చేతివున్న కట్టెతో-చీకట్లో కాలసర్పము వలె కనబడుతున్న ఆకా

---

"ఏమండి మీరు యింకా నిద్రపోలేదా" అన్నది.

మరుసటి రోజు సారద పరిస్థితి డాక్టరుతో చెప్పితే డాక్టరు "ప్రతీ సం॥ము పిల్లల్ని కనడం వల్లను, యింటి పనులు చేయడం వలనను, నరాలు బలహీనమైనది. కావున ఆమెకు పూర్తి విశ్రాంతి అవసరం యిక మీదట పిల్లలుకలుగ కుండా చూసుకోండి. ఈ పర్యాయము పిల్లలుకలిగితే ఆమెకు పిచ్చిపట్టినను పట్టవచ్చును, లేక హిస్టరియా వ్యాధి కలుగ వచ్చును" అని సలహా యిచ్చాడు.

భార్య దక్కాలని, యిక మీదట పిల్లలు కలుగకుండా వుండాలని ఆఫీసుకు 1 వారం రోజులు సెలవుపెట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నాడు.

(సంపూర్ణం)